క్లుప్తంగా

గురుకులంలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

గుమ్మలక్ష్మీపురం: మండలంలోని భద్రగిరి గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో 3, 4, 8, 9వ తరగతుల్లో ఖాళీ సీట్ల భర్తీకి సంబంధించి, అర్హులైన విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డి.భారతి ఓ ప్రకటనలో ఆదివారం తెలిపారు. 3వ తరగతిలో 80 సీట్లకు గాను ఎస్టీ సవరకు 34 సీట్లు, ఎస్టీ గదబకు 25, ఎస్సీకి 02, బీసీకి 01, ఓసీకి 01, ఎంప్లాయీ కోటాకి 01, దివ్యాంగుల కోటా కింద 02, కొండదొరలకు 01, ఓపెన్ ఫర్ ఆల్(పీటీజీఎస్) సవర, గదబలకు 13 చొప్పున కేటాయించడం జరిగిందన్నారు. 4వ తరగతిలో 5 సీట్లు, 8వ తరగతిలో 1, 9వ తరగతిలో 1 సీటు ఖాళీగా ఉందన్నారు. జిల్లాలో ప్రభుత్వ లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో చదివి, కుటుంబ వార్షిక ఆదాయం ఏడాదికి రూ.లక్షకుమించి ఉండని వారు ఈ పాఠశాలలో చేరేందుకు అర్హులన్నారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు ఈ నెల 20వ తేదీలోగా పాఠశాలకు నేరుగా వచ్చి, దరఖాస్తులు సమర్పించాలన్నారు. మరిన్ని వివరాలకు ఫోన్ నంబర్లు 9381077363, 9490957218ను సంప్రదించాలని కోరారు.

నిర్భయంగా ఓటు వేయండి



పరజపాడులో ఓటు వినియోగంపై అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ చిన్నంనాయుడు

జియ్యమ్మవలస: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో నిర్భయంగా, స్వేచ్ఛగా ఓటు వినియోగించుకోవాలని చినమేరంగి ఎస్ఐ చిన్నంనాయుడు కోరారు. మండలంలోని పరజపాడు గ్రామంలో ఎన్నికల నిబంధనలు, ఓటుహక్కు వినియోగంపై ఆదివారం అవగాహన కల్పించారు. ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా ప్రతిఒక్కరూ నిజాయితీగా తమకు నచ్చిన వ్యక్తికి ఓటు వేసుకోవాలని ఆయన అన్నారు. ఎన్నికల సమయంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరిగినా సమాచారం ఇవ్వాలన్నారు.

పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ పరిశీలన

రాజాం: స్థానిక పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆదివారం జరిగిన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌ను వైఎస్సార్ సీపీ విజయనగరం ఎంపీ అభ్యర్థి, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తలే రాజేష్‌లు పరిశీలించారు. ఓటింగ్ జరుగుతున్న తీరును ఏజెంట్లను అడిగి తెలుసుకున్నారు. ప్రశాంత వాతావరణంలో ఓటింగ్ జరిగేలా చూడాలని, ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకున్నా ఎన్నికల అధికారులు, పోలీసులకు తెలపాలని ఎంపీ సూచించారు.

ఎమ్మెల్సీ పరామర్శ

రేగిడి: మండలంలోని దేవుదళ గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యుడు కెంబూరి శ్రీహరిరావునాయుడుని ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ ఆదివారం కలిసి, పరామర్శించారు. అనారోగ్యం కారణంగా పలు ఆస్పత్రుల్లో చికిత్స పొందిన శ్రీహరిరావునాయుడు ఇంటి వద్దనే కోలుకుంటున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ ఆయన దగ్గరకు వెళ్లి, ఆరోగ్యంపై ఆరాతీశారు. త్వరగా కోలుకోవాలని, ఎప్పటిలాగే పార్టీ కార్యక్రమాల్లో పాలుపంచుకోవాలని ఎమ్మెల్సీ కోరారు.

ఆధ్యాత్మిక భావాలు పెంపొందించుకోవాలి

రేగిడి: విద్యార్థి దశ నుంచే ప్రతిఒక్కరూ ఆధ్యాత్మిక భావాలు పెంపొందించుకోవాలని మండలంలోని అంబఖండి గ్రామానికి చెందిన ఆధ్యాత్మిక వక్త తోట అరుణకుమారి తెలిపారు. స్థానిక విశ్వసాయి మందిరంలో ఆధ్యాత్మిక ప్రవచన కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె.. భారతీయ సంస్కృతీ సంప్రదాయాలను వివరించడంతో పాటు ప్రార్థనా శ్లోకాలు, రామాయణ, మహాభారతంలోని ముఖ్య అంశాలు తెలిపారు. కార్యక్రమంలో హైకోర్టు న్యాయవాది మామిడి వేణుగోపాలనాయుడు, భజన మండలి కన్వీనర్ మామిడి శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం



త్రైత సిద్ధాంతాన్ని ప్రచారం చేస్తున్న కమిటీ సభ్యులు

సీతంపేట: మండలంలోని నాయుడుమల్లి గ్రామంలో ఆదివారం త్రైత సిద్ధాంత ప్రబోధ సేవాసమితి, హిందూ జ్ఞాన వేదిక శ్రీకాకుళం కమిటీ ఆధ్వర్యంలో త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం చేశారు. త్రిమత ఏకైక గురువు, తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ అవార్డు గ్రహీత ప్రబోధానంద యోగీశ్వరులు రచించిన ఆధ్యాత్మిక త్రైత సిద్ధాంత గ్రంథాలను ప్రచారం చేశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు సంతోష్, కుమార్, అనంతగిరి, ఈశ్వర్, బాలు, వెంకటరావు, దుర్గారావు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్‌నగర్‌లో అభివృద్ధి పరుగులు

- లక్షలాది రూపాయలతో మౌలిక వసతుల కల్పన
- గ్రామ సచివాలయం, ఆర్‌బీకేల ఏర్పాటుతో ప్రజల వద్దకే ప్రభుత్వ సేవలు
- రూ.12.89 కోట్లతో సంక్షేమ లబ్ధి



నాడు–నేడు నిధులతో నిర్మిస్తున్న పాఠశాల భవనం



రైతు భరోసా కేంద్రం



గ్రామంలో నిర్మించిన సీసీరోడ్డు



గ్రామ సచివాలయ భవనం

పార్వతీపురంటౌన్: గ్రామ పంచాయతీలే దేశాభివృద్ధికి పట్టుకొమ్మలని భావించిన రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీల అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు కేటాయించింది. ఆ నిధులతో ప్రజల అవసరాలకు అనుగుణంగా పంచాయతీల్లో అభివృద్ధి పనులు చేపట్టింది. ఒకప్పుడు అభివృద్ధికి దూరంగా ఉన్న మండలంలోని ఎమ్మార్‌నగర్‌లో నేడు అభివృద్ధి పరుగులు పెడుతోంది. గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందాయి. లక్షలాది రూపాయలతో రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి కుళాయిలు, విద్య, వైద్యం, తదితర మౌలిక వసతులు కల్పించడం జరిగింది. గ్రామ సచివాలయాలు, రైతుభరోసా కేంద్రాలను ఏర్పాటు చేయడంతో ప్రజలకు ప్రభుత్వ సేవలను చేరువయ్యాయి. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపర్చడంతో పాటు స్థానిక సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంది.

– నాడు–నేడు కార్యక్రమం కింద గ్రామంలోని పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన వసతులు కల్పించారు. ఇంగ్లిష్ మీడియం బోధనతో పాటు డిజిటల్ విధానంలో విద్యాబోధన అందిస్తున్నారు.

– గ్రామంలోని పేదలకు జగనన్న కాలనీలో ఇళ్ల స్థలాలు కేటాయింపుతో పాటు ఇంటి నిర్మాణానికి అవసరమైన ఆర్థిక సాయం అందించి పేదల సొంతింటి కలను సాకారం చేసింది.

- జలజీవన్ మిషన్ నిధులు రూ.25 లక్షలతో గ్రామాలో తాగునీటి కుళాయిలు ఏర్పాటు చేశారు.
- అమృత్ సరోవర్ పథకం నిధులు రూ.8 లక్షలతో గ్రామంలోని కోనేరును అభివృద్ధి చేశారు.
- రూ.8 లక్షలతో గ్రావెల్ రోడ్డు నిర్మాణం చేపట్టారు.
- రూ.3 లక్షలతో గ్రామంలో రచ్చబండ నిర్మించారు.
- 15వ ఆర్థిక సంఘం నిధులతో గ్రామంలో సామాజిక అభివృద్ధి పనులు చురుగ్గా జరుగుతున్నాయి.
- గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా మంజూరు చేసిన రూ.20 లక్షలతో గ్రామంలో సీసీరోడ్లు, కాలువలు నిర్మాణం చేపట్టారు.

జగనన్నతోనే సాధ్యం



గ్రామం ఇంతలా అభివృద్ధి చెందిందంటే అది కేవలం జగనన్న వల్లనే. గతంలో ఎన్నో ప్రభుత్వాలు ఉన్నా మా గ్రామాన్ని ఎవ్వరూ పట్టించుకోలేదు. గ్రామంలో రోడ్లు, డ్రైన్లు, సచివాలయ భవనం, ఆర్‌బీకేల నిర్మాణం వంటివి చేపట్టి గ్రామాన్ని అభివృద్ధి చేశారు. ప్రభుత్వ సేవలన్నీ సచివాలయంలోనే అందుతున్నాయి. వలంటీర్ల ద్వారా అర్హుల ఇంటి వద్దకే పథకాలు అందుతున్నాయి.

– రామారావు, ఎంపీటీసీ, ఎమ్మార్‌నగరం

గ్రామంలో డీబీటీ పథకాల లబ్ధి ఇలా..

పథకం	లబ్ధిదారుల సంఖ్య	చేకూరిన లబ్ధి
జగనన్న అమ్మ ఒడి	505	రూ.4.78 కోట్లు
జగన్న విద్యాదీవెన	180	రూ.39.95 లక్షలు
జగనన్న వసతిదీవెన	137	రూ.22.24 లక్షలు
వైఎస్సార్ రైతుభరోసా	310	రూ.1.33 కోట్లు
వైఎస్సార్ ఉచిత పంటల బీమా	30	రూ.15 వేలు
వైఎస్సార్ సున్నావడ్డీ(పంట రుణాలు)	59	రూ.99 వేలు
రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ	567	రూ.99.55 లక్షలు
వైఎస్సార్ చేయూత	122	రూ.3 కోట్లు
వైఎస్సార్ ఆసరా	210	రూ.14.91 లక్షలు
వైఎస్సార్ సున్నా వడ్డీ	751	రూ.8.39 లక్షలు
వైఎస్సార్ కాపునేస్తం	8	రూ.2.25 లక్షలు
వైఎస్సార్ ఈబీసీ నేస్తం	22	రూ.9 లక్షలు
వైఎస్సార్ కళ్యాణమస్తు	147	రూ.43.35 లక్షలు
వైఎస్సార్ ఆరోగ్యశ్రీ	210	రూ.20.80 లక్షలు
వైఎస్సార్ ఆరోగ్య ఆసరా	82	రూ.5.40 లక్షలు
హౌసింగ్ లబ్ధిదారులకు చెల్లింపు	8	రూ.12.30 లక్షలు
వైఎస్సార్‌బీమా	121	రూ.1.68 కోట్లు
వైఎస్సార్ వాహనమిత్ర	1	రూ.20 వేలు
వైఎస్సార్ నేతన్న నేస్తం	19	రూ.5.90 లక్షలు
జగనన్న చేదోడు	49	రూ.9.90 లక్షలు
కోవిడ్ ప్రత్యేక సాయం	686	రూ.6.86 లక్షలు
నాన్ డీబీటీ ప్రయోజనాలు		
పథకం	లబ్ధిదారులు	చేకూరిన లబ్ధి
ఇంటి స్థలాలు	38	రూ.5.20 లక్షలు
జగనన్న విద్యాకానుక కిట్లు	278	రూ.1.31 కోట్లు
ట్యాబ్‌ల పంపిణీ	71	రూ.13.21 లక్షలు
వైఎస్సార్ సంపూర్ణ పోషణ	162	రూ.30.34 లక్షలు
ఇంటింటికీ రేషన్	681	రూ. 1.48 కోట్లు

ల్యాండ్ టైటిలింగ్ చట్టంపై టీడీపీ దుష్ప్రచారం

- ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్



వీరఘట్టం: టీడీపీ నేత చంద్రబాబునాయుడుకు ఓటమి భయం పట్టుకుందని ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ అన్నారు. మొన్నటికి మొన్న వలంటీర్లను సంఘ విద్రోహశక్తులంటూ తప్పుడు ప్రచారాలు చేశారు. తర్వాత వలంటీర్ల ద్వారా వృద్ధులకు పింఛన్లు పంపిణీ చేయకుండా ఎన్నికల కమిషన్‌కు తప్పుడు ఫిర్యాదు చేయించారు. తాజాగా ల్యాండ్ టైటిలింగ్ చట్టంపై దుష్ప్రచారం చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురుచేస్తున్నారని అన్నారు. ఆదివారం వీరఘట్టం వచ్చిన ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడారు. ల్యాండ్ టైటిలింగ్ చట్టంతో మన భూములకు మరింత రక్షణ ఉంటుందన్నారు. భావితరాలకు వివాద రహిత భూమిని అందించడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని అన్నారు. టీడీపీ హయాంలో ప్రజల నుంచి దోచుకున్న భూముల బండారం బయటపడుతుందనే భయంతోనే చంద్రబాబు అండ్ కో పచ్చమీడియాతో కలిసి ల్యాండ్ టైటిలింగ్ చట్టంపై రాద్ధాంతం చేస్తున్నారని మండిపడ్డారు. వాస్తవానికి మూడేళ్ల క్రితమే ఈ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం ఆమోదించి అన్ని రాష్ట్రాలకు మార్గదర్శకాలను నిర్దేశించిందని తెలిపారు. భూముల రీసర్వే పూర్తయితేనే ఈ చట్టం అమలవుతుందన్నారు. దేశంలో బ్రిటిష్ కాలంలో చేపట్టిన భూసర్వే తప్ప ఇప్పటివరకు ఏ ప్రభుత్వమూ భూసర్వే చేపట్టలేదన్నారు. గత మూడేళ్లుగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రైతులు, ప్రజల సమక్షంలోనే రీసర్వే చేపడుతోందన్నారు. ఏవైనా అభ్యంతరాలు ఉంటే వెంటనే వాటిని పరిష్కరిస్తూ రీసర్వేని విజయవంతంగా నిర్వహిస్తోందన్నారు. రీసర్వేతో రైతులకు ఎంతో మేలు జరుగుతున్నప్పటికీ టీడీపీ మాత్రం రాజకీయ కక్షతో తప్పుడు ప్రచారాలు చేస్తోందన్నారు. వారికి పచ్చమీడియా తోడై ఈ తప్పుడు ప్రచారాన్ని విస్తృతం చేస్తున్నారన్నారు. అంతేకాకుండా ఐవీఆర్ఎస్ ఫోన్ కాల్స్ ద్వారా నేరుగా ప్రజలను భయభ్రాంతులకు గురుచేస్తుండడంపై ఎన్నికల కమిషన్ దృష్టి సారించి తగు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్సీ విక్రాంత్ కోరారు.

వైఎస్సార్‌సీపీతోనే సంక్షేమ పాలన

- ఫ్యాన్ గుర్తుపై ఓటేసి సంక్షేమ ప్రభుత్వానికి మద్దతివ్వండి
- టీడీపీ మేనిఫెస్టో నమ్మి మోసపోవద్దు
- ఎన్నికల ప్రచారంలో డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర



సాలూరు: వైఎస్సార్‌సీపీ అభ్యర్థి రాజన్నదొరకు హారతులు ఇచ్చి స్వాగతం పలుకుతున్న మహిళలు

సాలూరు: రాష్ట్రంలో ప్రజాసంక్షేమ సువర్ణయుగ పాలన కొనసాగాలంటే ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి జగన్‌మోహన్‌రెడ్డిని రెండోసారి ముఖ్యమంత్రిగా ఆశీర్వదించాలని డిప్యూటీ సీఎం, సాలూరు అసెంబ్లీ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి పీడిక రాజన్నదొర కోరారు. పట్టణంలోని 2,3,4,5,8,9,10 వార్డుల్లో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తమ గ్రామానికి వచ్చిన అభిమాన నాయకుడు రాజన్నదొరకు స్థానిక నాయకులు, గ్రామస్తులు, మహిళలు పూలమాలలు వేసి, హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా తనూజారాణిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. నియోజకవర్గంలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టామని, పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించామన్నారు. ల్యాండ్ టైటిలింగ్ చట్టంపై దుష్ప్రచారం చేసిన టీడీపీ నాయకులపై కేసులు నమోదయ్యాయని తెలిపారు. 2014 ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన చంద్రబాబునాయుడు నేడు మరోసారి బూటకపు హామీలతో మీ ముందుకు వస్తున్నాడని, వారి మాటలు నమ్మి మోసపోవద్దని కోరారు. సంక్షేమ పాలన కొనసాగాలంటే మళ్లీ జగనన్న ప్రభుత్వమే రావాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు వంగపండు అప్పలనాయుడు, జర్జాపు దీప్తి, ఈశ్వరరావు, సూరిబాబు, గిరి రఘు, గొర్లె జగన్, తాడ్డి శంకరరావు, పప్పల లక్ష్మణ, గొల్లపల్లి ప్రసాద్, నిమ్మకాయల సువర్ణ, తదితరులు పాల్గొన్నారు. ప్రచారంలో భాగంగా ఓ టిఫిన్ షాపులో రాజన్నదొర దోసెలు వేసి ఆకట్టుకున్నారు.

రాజన్నదొరకు మద్దతుగా..

పాచిపెంట: ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేయాలని కోరుతూ వైఎస్సార్‌సీపీ నాయకులు గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. గిరిశిఖర గ్రామాలైన కేరంగి, నందేడువలసలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు గొట్టాపు ముత్యాలనాయుడు, ఉపాధ్యక్షుడు పాచిపెంట వీరంనాయుడు, జెడ్పీ వైస్ చైర్మన్ కొర్రజన్ని సింహాచలం, వైస్ ఎంపీపీ కొరిపల్లి రవీంద్ర, నాయకులు నడిపల్లి ధనరాజు, తదితరులు ఆదివారం ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేశారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి రాజన్నదొరను ఎమ్మెల్యేగా, తనూజరాణిని ఎంపీగా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. పాచిపెంట మండల కేంద్రంలో వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి డోల బాబ్జి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్ టి.గౌరీశ్వరరావు, నాయకులు మీసాల ఆదినారాయణ, ఇటీవల రాజీనామా చేసిన వలంటీర్లు పాల్గొన్నారు.

– మక్కువ: వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పీడిక రాజన్నదొరకు మద్దతుగా మండలంలోని మార్కొండ పుట్టి, సిబిల్లి, పెద్దవలస పంచాయతీల పరిధిలో మావుడి సోదరులు ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మార్కొండపుట్టి, బొడ్డు సామంతవలస, మర్రివానివలస, తెలగడవలస, కె.పెద్దవలస, ఎస్.పెద్దవలస, సిబిల్లి, వీరాడవలస, పాత కామునివలస, కొత్త కామునివలస గ్రామాల్లో జెడ్పీటీసీ, బొబ్బిలి అసెంబ్లీ నియోజకవర్గ పరిశీలకుడు మావుడి శ్రీనివాసరావు, పార్టీ మండల అధ్యక్షుడు రంగునాయుడు ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సాలూరు: 2వ వార్డులో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి రాజన్నదొరను ఆశీర్వదిస్తున్న వృద్ధురాలు



సాలూరు: ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణంలోని ఓ హోటల్ వద్ద దోసెలు వేసి ఆకట్టుకున్న రాజన్నదొర



పాచిపెంట: నందేడువలసలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు ముత్యాల నాయుడు, నాయకులు



మక్కువ: ఎస్.పెద్దవలసలో ప్రచారం నిర్వహిస్తున్న రంగునాయుడు



పాచిపెంట: పాచిపెంటలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి బాబ్జి, నాయకులు



మార్కొండపుట్టిలో ప్రచారం నిర్వహిస్తున్న జెడ్పీటీసీ శ్రీనివాసరావు

ఫ్యాన్ గుర్తుకు ఓటేద్దాం.. జగనన్నకు మద్దతిద్దాం..



ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అలజంగి జోగారావు

- ఎమ్మెల్యే అలజంగి జోగారావు

సీతానగరం: ప్రజా సంక్షేమంతో పాటు రాష్ట్రాభివృద్ధి సమప్రాధాన్యతనిస్తూ సుపరిపాలన అందించిన జగనన్నకు మద్దతుగా రానున్న ఎన్నికల్లో మనమంతా ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఆయన్ను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుందామని ఎమ్మెల్యే అలజంగి జోగారావు ప్రజలకు పిలుపునిచ్చారు. మండలంలోని బగ్గందొరవలస, బల్లకృష్ణాపురం, తామరఖండి, చినభోగిలి, సుమిత్రాపురం, పెదంకలాం, కృష్ణారాయపురం, బూర్జ గ్రామాల్లో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామస్తులు ఆయనకు పూలమాలలు వేసి హారతులు ఇచ్చి ఘన స్వాగతం పలికారు. స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే జోగారావు గ్రామంలోని ఇంటింటికీ వెళ్లి ఐదేళ్లలో అందించిన సంక్షేమాన్ని, చేసిన అభివృద్ధిని వివరించారు. మే 13న జరిగే పోలింగ్‌లో ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా డాక్టర్ తనూజారాణిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. సంక్షేమ పాలన అందించిన జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుందామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ బి.రవణమ్మ, జెడ్పీటీసీ ఎం.బాబ్జి, పార్టీ మండల అధ్యక్షుడు బి.చిట్టిరాజు, సీనియర్ నాయకులు ఎస్.రామారావు, కొయ్యాన శ్రీవాణి, బి.శ్రీరాములునాయుడు, సర్పంచ్‌లు కె.రాధ, ఎ.నారాయణరావు, ఎస్.సుశీల, ఎంపీటీసీ వై.గౌరీశ్వరి, బి.నందిని, జి.అన్నంనాయుడు, జి.దాసు, ఎంపీటీసీ చిన్నంనాయుడు, వ్యవసాయ సలహా కమిటీ జిల్లా చైర్మన్ వి.నాగేశ్వరరావు, పలు గ్రామాల సర్పంచ్‌లు ఎంపీటీసీలు, స్థానిక పార్టీ నాయకులు ఉమామహేశ్వరరావు, యూనియన్ నాయకులు బి.సాయికృష్ణ, డీసీసీబీ డైరెక్టర్ కృష్ణంనాయుడు పాల్గొన్నారు.

జోగారావుకు మద్దతుగా ప్రచారం

సీతానగరం: మండలంలోని లచ్చయ్యపేట, గెద్దలుప్పి, గుచ్చిమి, సుమిత్రాపురం, చినబోగిలి, కాశీపేట, దయానిధిపురం, జానుమల్లువలస గ్రామాల్లో వైఎస్సార్ సీపీ నాయకులు ఆదివారం విస్తృతంగా ప్రచారం చేపట్టారు. పార్టీ మండల అధ్యక్షుడు బి.చిట్టిరాజు, సీనియర్ నాయకుడు బి.శ్రీరాములునాయుడు, జెడ్పీటీసీ సభ్యుడు ఎం.బాబ్జి, డీసీసీబీ డైరెక్టర్ కృష్ణంనాయుడు, స్థానిక నాయకులతో కలిసి ఆయా గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా అలజంగి జోగారావును, ఎంపీగా డాక్టర్ తనూజరాణిని భారీ మెజార్టీతో గెలిపించాలని, జగనన్నను రెండోసారి ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. కార్యక్రమంలో గెద్దలుప్పి సర్పంచ్ తిరుపతినాయుడు, లచ్చయ్యపేట సర్పంచ్ సీహెచ్ కృష్ణ, గుచ్చిమి సర్పంచ్ ఎం.శ్రీదేవి, ఎంపీటీసీలు, సచివాయ కన్వీనర్లు, గృహసారథులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



ఎమ్మెల్యే జోగారావుకు విజయతిలకం దిద్దుతున్న ఎంపీపీ రవణమ్మ



గెద్దలుప్పిలో ప్రచారం చేస్తున్న సర్పంచ్ తిరుపతినాయుడు, వైఎస్సార్‌సీపీ నాయకులు



గుచ్చిమిలో వైఎస్సార్‌సీపీ నాయకుల ఎన్నికల ప్రచారం

భానుడి భగభగలు



నిర్మానుష్యంగా మారిన పాలకొండ–విశాఖ రహదారి

పాలకొండ రూరల్: పగటి ఉష్ణోగ్రతలు తీవ్రస్థాయికి చేరుకోవడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. ఉదయం 9 గంటలు దాటిన తరువాత ఇంటి నుంచి బయటకు రావాలంటే హడలిపోతున్నారు. ఆదివారం 44 డిగ్రీల పైబడి ఉష్ణోగ్రత నమోదు కావడంతో పాటు వేడి గాలులు వీయడంతో ప్రధాన రహదారులు నిర్మానుష్యంగా మారాయి. నిత్యం రద్దీగా ఉండే పాలకొండ–శ్రీకాకుళం, విశాఖ, సీతంపేట రహదారులతో పాటు గ్రామీణ ప్రాంతాలకు వెళ్లే రహదారులు, వీధులు ఖాళీగా కనిపించాయి.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
పార్వతీపురం / సాలూరు
9010204441, 9951602891
Office mail : vzmadvt@gmail.com